AKSHARA TODAY
అక్షర టుడే
TOWARDS... TRUTH, TRUST, TREND
WWW.AKSHARATODAYNEWS.COM
6-5-2026 (Wednesday) MAIN EDITION

## రైల్వే బైపాస్‌ను ప్రారంభించనున్న ప్రధాని మోదీ



**అక్షరటుడే, హైదరాబాద్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 10న తెలంగాణలో పర్యటించనున్నారు. హైదరాబాద్ నగరంలోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగే సభలో ఆయన పాల్గొంటారు. ఇందులో భాగంగా పలు రైల్వే పనులను ప్రారంభించనున్నారు. 'కాజీపేట రైల్ అండర్ రైల్ బైపాస్'ను మే 10న ప్రధానమంత్రి హైదరాబాద్ నుంచి జాతికి అంకితం చేయనున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు.

## శ్రీ సిటీలో ఏసీల పరిశ్రమకు శంకుస్థాపన




**అక్షరటుడే, ఏపీ:** తిరుపతి జిల్లా శ్రీసిటీలో క్యారియర్ ఏసీల పరిశ్రమకు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. శ్రీసిటీలో ఉత్పత్తి సంస్థను ప్రారంభించనున్న అమెరికాకు చెందిన దిగ్గజ ఎయిర్ కండిషనర్ తయారీ సంస్థ 'క్యారియర్'.. దాదాపు రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో గృహేతర వినియోగానికి సంబంధించిన భారీ ఏసీలను ఇక్కడ తయారు చేయనున్నారు. ఈ సంస్థకు ప్రభుత్వం సుమారు 40 ఎకరాల భూమి కేటాయించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 3,000 మందికి (1000 ప్రత్యక్ష, 2000 పరోక్ష) ఉపాధి లభిస్తుందని అంచనా.

### టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు..



**అక్షరటుడే, తిరుమల:** టీటీడీ పాలకమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. త్వరగా భక్తులకు దర్శనం కల్పించేందుకు నిర్ణయించింది. జూలై 15 వరకు వీఐపీ సిఫారసు లేఖలు రద్దు చేయనుంది. అలాగే టీటీడీ ఉద్యోగుల ఇంటి స్థలాల అభివృద్ధికి కమిటీ ఏర్పాటు చేయనుంది.

### బెంగాల్‌లో హింస.. ఈసీ కీలక ఆదేశాలు..




**అక్షరటుడే, ఢిల్లీ:** పశ్చిమ బెంగాల్‌లో హింసను ప్రేరేపిస్తూ, విధ్వంసానికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఈసీ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. బెంగాల్ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, కేంద్ర సాయుధ పోలీసు బలగాల డీజీలు, పోలీసులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు.


### టీవీకేకు ఏఐడీఎంకే మద్దతు!



**అక్షరటుడే, చెన్నై:** తమిళనాడులో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఎన్నికల్లో దళపతి విజయ్ పార్టీ టీవీకే 108 స్థానాలు గెలుపొంది విషయం తెలిసిందే. మ్యాజిక్ ఫిగర్‌కు ఆ పార్టీకి మరో 10 మంది ఎమ్మెల్యేల అవసరం. ఈ క్రమంలో అన్నాడీఎంకే టీవీకేకు మద్దతు ఇవ్వనున్నట్లు సమాచారం.

## ఒంటరి మహిళను వేధించిన పోకిరీలు.. ఆమె ఎవరో తెలిసి షాక్!

**అక్షరటుడే, హైదరాబాద్ సిటీ:** హైదరాబాద్ వీధుల్లో అర్ధరాత్రి మహిళలు ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారో అర్థం చేసుకోవడానికి ఒక ఐపీఎస్ అధికారిణి దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్ వద్ద ఒంటిరిగా నిలబడ్డారు. ఆ తర్వాత ఆమెకు ఎదురైన అనుభవాలు మహిళల భద్రతపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. "వస్తావా?" అనడం నుంచి అసభ్యకరమైన ప్రతిపాదనలు, పదేపదే వేధింపుల వరకు అర్ధరాత్రి 12.30 నుంచి 3.30 గంటల మధ్య దాదాపు 40 మంది పురుషులు ఆమె దగ్గరకు వచ్చారు. ఆమె ఎవరో కాదు మల్కాజిగిరి సీపీ సుమతి. తన దగ్గరకు వచ్చిన పోకిరీలను పట్టుకొని ఆమె కౌన్సెలింగ్ ఇచ్చారు.




## అహ్మదాబాద్‌లో ఐపీఎల్ ఫైనల్

**అక్షరటుడే, స్పోర్ట్స్ డెస్క్:** ప్రపంచంలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన క్రికెట్ లీగ్‌లలో ఒకటైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ ఉత్కంఠభరిత దశకు చేరుకుంది. దీంతో ప్లేఆఫ్స్, ఫైనల్ షెడ్యూల్‌ను బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది. మే 26న హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాల వేదికగా క్వాలిఫయర్ 1 మ్యాచ్ జరగనుంది. మే 27న ఛండీగఢ్‌లో ఎలిమినేటర్ మ్యాచ్ నిర్వహించనున్నారు. అదే వేదికగా మే 29న క్వాలిఫయర్ 2 మ్యాచ్ జరగనుంది. ఇక అత్యంత ప్రతిష్ఠాత్మక పోరాటమైన ఫైనల్ మ్యాచ్ మే 31న అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో జరుగనుంది.

# రైతులను దగా చేసిన కాంగ్రెస్

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక రైతులను మోసం చేశారని మండిపడ్డారు. రైతు డిక్లరేషన్ ప్రకటించి నాలుగేళ్లు అవుతున్న సందర్భంగా వరంగల్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం రైతు సంగ్రామ సభ నిర్వహించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీపై విమర్శలు చేశారు.**

**–అక్షరటుడే, హైదరాబాద్ ప్రతినిధి**



■ వరంగల్ డిక్లరేషన్ అమలు చేయాలి
■ ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి ■ రైతు సంగ్రామ సభలో కేటీఆర్

కాంగ్రెస్ పార్టీ దొంగలు వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట రైతులను దగా చేశారని కేటీఆర్ అన్నారు. ఈ రాబందు కాంగ్రెస్ ప్రభుత్వం పోవాలె. రైతుబంధు కేసీఆర్ పాలన మల్ల రావాలె అని పేర్కొన్నారు. వరంగల్‌లో సభ పెట్టి ఏకకాలంలో రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. నాలుగేళ్ల నేడు రైతులను నట్టేట హామీలు రాహుల్ గాంధీ అనేక హామీలు ఇచ్చారన్నారు. రూ.15 వేలు, వరి పంటకు బోనస్ ఇస్తామని హామీ క్రితం మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ముంచిందని విమర్శించారు. రైతు డిక్లరేషన్‌లో 34 ఇచ్చారన్నారు. వాటిని నమ్మి ప్రజలు ఓటు వేస్తే.. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా అమలు చేయడం లేదని మండిపడ్డారు.

### సీఎం ఏం చేస్తున్నట్లు

వరంగల్ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించేందుకు సంగ్రామ సభ పెట్టామని కేటీఆర్ అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన డిక్లరేషన్ ఎక్కడ ఉందని, ఆయన ఏడ పోయారని ప్రశ్నిం చారు. ఈ రోజు పంటలు అమ్ముకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతుం టే సీఎం రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారని మండిపడ్డారు.

### కరోనా కంటే డేంజర్

కరోనా కంటే కాంగ్రెస్ డేంజర్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో పెట్టుబడి సాయం సకాలంలో జమ చేశామని గుర్తు చేశారు. కానీ నేడు ఒక్క పంటకు కూడా రైతు భరోసా జమ కావడం లేదని విమర్శించారు. రైతు బంధును ఎందుకు బంద్ పెట్టారని సీఎంను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నెలకు ఒక ఎకరాకు డబ్బులు వేస్తూ రైతులను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. రైతు భరోసా బంద్ చేసి రాహుల్ గాంధీకి డబ్బులు పంపుతున్నారని ఆరోపించారు.

### తిరగబడటం తెలుసు

పండించిన పంట కొనుగోలు చేసే నాథుడు లేక ధాన్యం కుప్పల మీదనే రైతన్న ప్రాణాలు విడుస్తున్న దుర్భర పరిస్థితులు మారాలని కేటీఆర్ అన్నారు. దేశానికే అన్నం పెట్టే అన్నదాతను అడుక్కుతినేవాడిని చూసినట్లు రేవంత్ రెడ్డి చూస్తున్నారని ఆరోపించారు. రైతు భరోసా మార్చిలో ఒక ఎకరానికి, ఏప్రిల్‌లో ఇంకో ఎకరానికి వేస్తా అంటూ తమాషా చేస్తున్నావా అని ప్రశ్నించారు. "నీకు నచ్చినప్పుడు ఇస్తా అంటే.. రైతన్నలు నీ ఇంటి ముందు జోలెపట్టుకొని నిలబడాల్నా" అన్నారు. రైతన్నకు నాగళ్లతో పొలాలను దున్నడం తెలుసని, నాగలి తిరగేసి కాంగ్రెసోళ్లను ఉరికించడం కూడా తెలుసన్నారు.

## తమిళనాడులో విజయ్ ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతు



**అక్షరటుడే, చెన్నై:** తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు వీలుగా విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు కాంగ్రెస్ అధికారికంగా ప్రకటించింది. లౌకిక, సంక్షేమ ప్రభుత్వం కావాలని తమిళనాడు ప్రజలు, ముఖ్యంగా యువత ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏఐసీసీ వెల్లడించింది. భారత రాజ్యాంగంపై నమ్మకం లేని ఎటువంటి మతతత్వ శక్తులను ఈ కూటమిలోకి చేర్చుకోకూడదనే షరతుపైనే టీవీకేకి మద్దతు ఇస్తున్నట్లు స్పష్టం చేసింది.

## మే 9న బెంగాల్‌లో కొత్త సర్కార్..




**అక్షరటుడే, నేషనల్‌డెస్క్:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు కొత్త మలుపు తిరిగాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన పదవికి రాజీనామా చేయడానికి నిరాకరించడంతో రాజకీయ వాతావరణం వేడెక్కిన తరుణంలో ఈసీ సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్త శాసనసభ ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం అధికారిక నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఈ కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ న్యూ అసెంబ్లీ నోటిఫికేషన్‌ను అధికారులు వెంటనే బెంగాల్ గవర్నర్‌కు పంపారు. దీంతో రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ముగిసినట్లు ప్రకటించారు. నోటిఫికేషన్ విడుదలతో గెలిచిన కొత్త ఎమ్మెల్యేల జాబితా గవర్నర్ వద్దకు చేరుతుంది. రాజ్యాంగబద్ధంగా శాసనసభలో అత్యధిక స్థానాలు సాధించిన పార్టీని లేదా కూటమిని ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించే పూర్తి అధికారం ఇప్పుడు గవర్నర్‌కు లభిస్తుంది.

## ఫేస్‌బుక్ యాడ్‌పై నొక్కి డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తి

**అక్షరటుడే, హైదరాబాద్‌సిటీ:** హైదరాబాద్‌లో ఫేస్‌బుక్ ప్రకటనను నమ్మి ఓ వ్యక్తి భారీగా నగదు పోగొట్టుకున్న సంఘటన సైబర్ నేరాల తీవ్రతకు అద్దం పడుతోంది. ఉచితంగా సినిమాలు చూడవచ్చనే ఆశతో ఒక నకిలీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న బాధితుడు, తనతో పాటు తన తల్లి బ్యాంకు ఖాతాల నుండి మొత్తం రూ. 1.75 లక్షలు నష్టపోయాడు. సదరు యాప్ ఇన్‌స్టాల్ అయిన తర్వాత, ఫోన్‌లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ వంటి నోటిఫికేషన్లు వచ్చాయి. ఆ వెంటనే ఫోన్ సరిగ్గా పనిచేయడం మానేసింది. యూపీఐ సేవలు ఆగిపోయాయి. అనుమానం వచ్చిన బాధితుడు తన బ్యాంక్ ఖాతాను తనిఖీ చేయగా రూ. 80,000 మాయమైనట్లు గుర్తించాడు. తన ఫోన్‌తోనే లింక్ అయి ఉన్న తన తల్లి ఖాతాను చూడగా, అందులోంచి కూడా మరో రూ. 95,000 విత్ డ్రా అయ్యాయి.



## 'ఎల్లమ్మ' మూవీలో మృణాల్..!




**'బలగం' ఫేమ్ వేణు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఎల్లమ్మ'. ఈ మూవీలో దేవిశ్రీ ప్రసాద్ హీరోగా పరిచయం అవుతున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ ఎంపికపై కొంతకాలంగా సస్పెన్స్ నెలకొంది. తాజా సమాచారం ప్రకారం.. మృణాల్ ఠాకూర్ పేరు దాదాపు ఖరారైనట్లుగా తెలుస్తోంది. అయితే సాయిపల్లవి, కీర్తి సురేష్ లాంటి అగ్ర హీరోయిన్ల పేర్లు పరిశీలనకు వచ్చినట్లు తెలుస్తోంది. అయితే చివరికి మృణాల్ ఠాకూర్‌వైపే చిత్ర యూనిట్ మొగ్గు చూపినట్లు సమాచారం. తెలంగాణ జానపద కళలు, ఆధ్యాత్మికత నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ డ్రామాను దిల్ రాజు నిర్మిస్తున్న విషయం తెలిసిందే.** – అక్షరటుడే, హైదరాబాద్

## సరూర్‌నగర్‌లో రౌడీషీటర్ల బీభత్సం..



**అక్షరటుడే, హైదరాబాద్‌సిటీ:** నగరంలోని సరూర్‌నగర్ పరిధిలో ఉన్న ఒక రెస్టారెంట్‌లో బిల్లు అడిగినందుకు రౌడీషీటర్లు రెచ్చిపోయారు. హోటల్ సిబ్బందిపై కత్తులు, కర్రలతో విచక్షణారహితంగా దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మే 2వ తేదీన సరూర్‌నగర్‌లోని 'అర్బన్ రెస్టారెంట్ 'కు వచ్చిన కొందరు వ్యక్తులు భోజనం చేసిన తర్వాత బిల్లు చెల్లించకుండా వెళ్లబోయారు. హోటల్ సిబ్బంది బిల్లు చెల్లించమని కోరగా, ఆగ్రహానికి గురైన నిందితులు సిబ్బందిపై ఘర్షణకు దిగారు. అక్కడితో ఆగకుండా నిందితులు తమ వెంట తెచ్చుకున్న కత్తులు, కర్రలతో హోటల్ సిబ్బందిపై దాడికి తెగబడ్డారు. ఈ దారుణ ఘటనలో పలువురు ఉద్యోగులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



## పంజాబ్‌లో వరుస పేలుళ్ల కలకలం..

**అక్షరటుడే, నేషనల్ డెస్క్:** పంజాబ్‌లోని కీలక భద్రతా కేంద్రాలే లక్ష్యంగా మంగళవారం రాత్రి జరిగిన వరుస పేలుళ్లు రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టించింది. అమృత్‌సర్, జలంధర్ నగరాల్లోని సైనిక, సరిహద్దు భద్రతా దళం (బీఎస్ ఎఫ్) స్థావరాల సమీపంలో కేవలం రెండు గంటల వ్యవధిలో రెండు పేలుళ్లు సంభవించడంతో భద్రతా బలగాలు ఒక్కసారిగా అప్రమత్తమయ్యాయి. ఈ ఘటనల నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రంలో హై అలర్ట్ ప్రకటించారు. తొలుత జలంధర్‌లోని బీఎస్ఎఫ్ పంజాబ్ ఫ్రాంటియర్ హెడ్ క్వార్టర్స్ వెలుపల చోటుచేసుకుంది. రాత్రి 8 గంటల సమయంలో ప్రధాన రహదారిపై పార్క్ చేసి ఉన్న ఒక యాక్టివా స్కూటర్ అకస్మాత్తుగా పేలిపోయింది. అనంతరం రాత్రి 10:50 గంటలకు అమృత్‌సర్‌లోని ఖాసా కంటోన్మెంట్ సమీపంలో మరో పేలుడు శబ్దం వినిపించింది. సమాచారం అందుకున్న వెంటనే ఆర్మీ అధికారులు, పంజాబ్ పోలీసులు బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌తో కలిసి రంగంలోకి దిగారు. ఎఫ్ఎస్ఎల్ బృందాలు సంఘటనా స్థలం నుండి కీలక ఆధారాలను సేకరించాయి.